# పెంకి పెళ్లాం

యలమర్తి రామమోహనరావు

కమలా! కమలా!!

.........

"ఓహో! పేరుపెట్టి పిలుస్తున్నారే దొరగారు

ఏం! దొరసానిగార్ని పేరుపెట్టి పిలిస్తే తప్పా?

ఎందుకు చెప్పుదురూ

ఇల్లా రా

ఇక్కడ వుండగా చెప్పరాదూ

ఇప్పుడు యెనిమిది అయింది కదా, తమతో త్వరగా లేపమని విన్నవించుకున్నాముగా రాత్రి.

విన్నవించుకుంటే

మరి యెందుకు లేపలేదని అడుగుతున్నాను.

ఇవ్వాళ ఆదివారం, తమరు రాత్రి నాటకానికి వేంచేసారాయె, కాస్తసేపు పడుకుంటారని వూరుకున్నాను.

మాటలకేం కాని త్వరగా టీ తయారు చేయి, ఆకలి వేస్తుంది.

చిత్తం. అంతా సిద్ధముగానే వుంది, తమరు పానుపుదిగి రావాడమే

కమలా! కమలా!!

అబ్బా! మల్లా యేమొచ్చింది.

నీవు టీ యీలా బల్లమీద పారేసి వెళ్ళిపోక పోతే నేం!

...............

రాత్రి నిద్రలేదని తెలుసుగా మరి, టీ యింత lightగా తగ లేసారేం

...............

మాట్లాడవేం! నిన్నే

ఆ! యేమిటి మాట్లాడేది, రాత్రి Strongగా వున్నదన్నారు, మరి యిప్పుడు......

అది రాత్రీ టీ విషయం

అట్లానా! రాత్రి lightగా వుండాలి ప్రొద్దుట Strongగా వుండాలన్న మాట.

చాల్లే, యిక పెంకి కబుర్లు.

ఆడవాళ్ళు మాట్లాడితేనే పెంకి కబుర్లు

తమరు యిక lecture కట్టిపెట్టి లోపలికి వెళ్లవచ్చు.

♦♦♦

ఏంకూర చేయమంటారు?

నన్ను అడగాలా! నీకు తెలియదు!!

అడగటం అడిగా, తరువాత మీయిష్టం.

అయితే చాలా మంచిపని చేసావన్న మాటే.

'...............'

తలుపో మాటు వేసుకో, నే వెడుతున్నా

చిత్తం! తమదర్శన భాగ్యమెప్పుడో!!

యిప్పుడే

అంటే రెండు గంటలకా

బజారుకు వెళ్లి టీ త్రాగి యిప్పుడే వస్తా

ఇప్పుడేగా యిచ్చట సేవించారు, మల్లా అప్పుడే తమరు అంత అందంగా తయారు చేసారన్న మాట.

♦♦♦

వడ్డన అయింది, తమరు భోజనానికి రావచ్చు.

...............

మిమ్మల్నే, మాట్లాడరేమిటి

...............

నేనూ పేరుపెట్టి పిలవాలా?

కూర యీలాగ యేడుస్తోందేమిటి

ఏం! బజారులో, వుల్లిపాయ తొక్కలు వేసిన బంగాళా దుంపల కూరలా లేదనా!

అన్నం, యేం యిట్లా వుంది?

బియ్యం మంచివి తెస్తేసరి

అలాగా! తమరుకూడా త్వరగా భోజనంచేసి గదిలోకి వేంచేయండి

తమ ఆజ్ఞ

ఒంటిగంటయింది కదా, యింకా తీరుబాటు కాలేదా కమలా?

ఎవరికి

నీకే

నేవచ్చి చాలా సేపయిందే

మరి నన్ను పలుకరించ లేదేం

తమదీర్ఘాలోచనకి యెక్కడ భంగంవస్తుందోనని

చూడూ! సాయంత్రం టీ బాగావుండాలిసుమా!

Tiffin ఏమిటి

ఏమీ వద్దు

ఎన్నిగంటలకండీ సార్

నాలుగు గంటల కండీ లేడీగారూ

...............

...............

ఏమండీ Exhibitionకు వెడదామా

సినీమా చాలా బావున్నాదంట

తమరు యేదో పరధ్యానంతో చిత్తగిస్తున్నట్టున్నారే

పరద్యానమూ కాదూ, అద్యాన్నమూ కాదు

మరి అయితే

సినిమాకు వెడదాం

చూడండీ మంచి కోకలు వచ్చాయట, వోటి కొంటారని

అందుకే, సినిమా కంట్లో వుంటా

తమరేం భయపడ నక్కరలేదు, నాదగ్గర రూపాయ లున్నాయి లేండి.

యింతకూ యేమంటావు

నాకోరిక నెరవేరిస్తే, మీఆజ్ఞ నెరవేర్తుంది.

సరే బయలుదేరు.

నిన్న కొన్నా కోకేనా యిది?

...............

అబ్బా ఎంత అందంగా వున్నావో! యిదికట్టుకుంటే

చాల్లెద్దురు, మీ కబుర్లు మరీని

...............

ఎందు కాలా నవ్వుతున్నారు.

...............

అంత విరగబడి నవ్వకపోతే, ఏం

నవ్వితే యేం

కారణం చెబితే నేనూ నవ్వతాగా

వూరికే

ఏమి చిత్రమండి, యెవరయినా వూర్కే నవ్వతారా

ఏం! నవ్వకూడదా!! తప్పా!!!

మీరుయెందుకు నవ్వుతోవున్నారో చెబుతారా లేనా?

చెప్పకపోతే యేమయినా దండిస్తావా!

వేరే చెప్పాలా

అలా అయితే చెబుతా, కోపం రాదు కదా మరి?

కోపంలేదు, తాపంలేదు, త్వరగా చెప్పండి.

చెప్పేస్తున్నా మరి, కాస్త

రెడీగావున్నా, చెప్పండి

చూడు, నీతల్లో ఆ పువ్వులు చూస్తే...

అసలు సంగతి చెప్పుదురు

ఇలా దగ్గరగావస్తే చెస్తా

చాల్లెద్దురు, వేళా కోళాలు, మీరన్న దేమిటి చేసేదేమిటి, వదలండి లోపలికి పోవాలి

చూడు! ఒ...ఖ...ము...ద్దు.

అబ్బే! యేమి ఆగతాయి తనమండీ

నీదా, నాదా

అబ్బా నొప్పెడుతోన్నాయండి... బుగ్గలు... పారిపోక; కారణం చెబుతా వుండు.